www.prajasakti.com

# ప్రజాశక్తి

బుధవారం 23 ఆగస్టు 2023

## జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాశక్తి-మండపేట**

రామచంద్రపురం, మండపేట పరిధిలోని గవర్నమెంట్ డిగ్రీ కళాశాల్లో నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను ఈ నెల 28న సోమవారం నిర్వహిస్తున్నట్లు జిల్లా అధికారి లోకమాన్ తెలిపారు. మంగళవారం స్థానిక డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండపేట ప్రాంత చుట్టుపక్కల నిరుద్యోగ యువత పరిశ్రమలు సేవా రంగాల సమన్వయంతో నిర్వహిస్తున్న జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. 12 ప్రముఖ కంపెనీలు సంబంధించి సుమారు 950 ఖాళీలు భర్తీ చేయడానికి జాబ్ మేళాను ఏర్పాటు చేశామన్నారు. అనంతరం జాబ్ మేళా పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.టికెవి.శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ ఆనంద్, కళాశాల అధ్యాపకులు, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ వినోద్ కుమార్ పాల్గొన్నారు.

# దళితులపై దాడులను ఖండించాలి

**ప్రజాశక్తి-అమలాపురం**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ**

దేశంలోనూ, రాష్ట్రంలోనూ దళితులపై జరుగుతున్న అకృత్యాలు, దాడులను దళిత సంఘాల నాయకులు, అంబేద్కర్ వాదులు, ప్రజాస్వామ్యవాదులు ప్రజలు ముక్తకంఠంతో ఖండించాల్సిన సమయం ఆసన్నమైందనిసిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పిలుపునిచ్చారు. జిల్లా అల్లవరం మండలంలోని బోడసకుర్రు గ్రామంలో ఉన్న ఓ ఫంక్షన్ హాల్ లో దేశంలోనూ, రాష్ట్రంలోనూ దళితులపై జరుగుతున్న దాడులను అత్యాచారాలను ఖండిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి ఆయన ముఖ్య వక్తగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎంఎల్‌సి జల్లి విల్సన్ అధ్యక్షతన జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో కె.రామకృష్ణ మాట్లాడుతూ బిజెపి మరల 2024లో అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యాన్ని ముమ్మాటికి మార్చేందుకు కుట్ర జరుగుతుందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో దళితుల ఓట్లతో గద్దెనెక్కిన సిఎం జగన్ నేడు దళితులనే అనగదొక్కాలని చూస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి జగన్ నిర్లక్ష్యం కారణంగానే పోలీసులు పెత్తనం చలాయిస్తూ దళితులపై దాడులకు పాల్పడుతున్నారన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు, అమలాపురం మాజీ ఎంపీ జి.వి.హర్ష కుమార్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులకు సంబంధించిన వివరాలపై తాను ఢిల్లీలోని కేంద్ర ఎస్‌సి కమిషన్ కు ఫిర్యాదు చేశానని తెలిపారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో దళితులపై జరిగిన పలు దాడులను విచారణ చేయడానికి వచ్చిన కేంద్ర ఎస్‌సి కమిషన్ ప్రస్తుత వైసిపి ప్రభుత్వ హయాంలో దళితులపై ఎన్నిసార్లు దాడులు, అత్యాచారాలు జరుగుతున్నప్పటికీ ఒక్కసారి కూడా రాష్ట్రానికి రాలేదన్నారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వాలు దళితులను అనగదొక్కాలని చూస్తున్నాయని ఆరోపించారు. దళితులకు అండగా నిలుస్తూ వారిపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ ఎప్పటికప్పుడు నిరసన కార్యక్రమాలను, సమావేశాలను నిర్వహిస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకష్ణకు ఆయన కతజ్ఞతలు తెలిపారు. అనంతరం వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు ప్రసంగించారు.

అమలాపురంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, పాల్గొన్న ప్రముఖులు

కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టాలను బలోపేతం చేయాలన్నారు. దేశంలో బిజెపి అధికారంలోకొచ్చిన తర్వాత దళితులపై దాడులు మరింత పెరిగాయన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలతో పాటు తెలుగు రాష్ట్రాల్లో కూడా జాతీయ క్రైం రిపోర్ట్ ప్రకారం దళితులపై దాడులు అధికంగా ఉండటం విచారకరమన్నారు. బిజెపి ప్రభుత్వం, ఆర్ఎస్ఎస్ లాంటి మతోన్మాద శక్తులతో కలిసి రాజ్యాంగాన్ని మార్చి వేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఉద్యోగ ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు చేయట్లేదన్నారు. రాష్ట్రంలో అధికార పక్షం, ప్రతిపక్షాలు కూడా బిజెపికి మద్దతు ఇస్తున్న తరుణంలో అన్ని ప్రజాసంఘాలు దళిత సంఘాలు మేధావులు ఏకతాటిపై కొచ్చి పోరాటం చేస్తే తప్ప హక్కులను కాపాడుకోలేమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డేగ ప్రభాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తాటిపాక మధు, సిపిఐ జిల్లా కార్యదర్శి కె. సత్తిబాబు, సిపిఎం జిల్లా కన్వీనర్ కె.వెంకటేశ్వరరావు, కుల వివక్ష పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవాది సుబ్బారావు, రాష్ట్ర పౌర హక్కుల సంఘం అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది ముప్పాళ్ళ సుబ్బారావు, రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి డిబి లోక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టా వర ప్రసాద్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు జగడం సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్‌సి సెల్ అధ్యక్షుడు వడ్డీ నాగేశ్వరరావు, అమలాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అయితా బత్తుల సుభాషిని, దళిత ప్రజా సంఘాల కోకన్వీనర్ కోట రామ్మోహన్ రావు, సిపిఐ నాయకులు దేవ రాజేంద్రప్రసాద్, ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ లెనిన్ బాబు, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు చంద్ర నాయక్, పెంచలయ్య సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కుండ్రపు రాంబాబు, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చింతలపూడి సునీల్ తదితరులు పాల్గొన్నారు. **రాజోలు:** ప్రస్తుతం రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని కాపాడుకుందాం.. దేశాన్ని రక్షించుకుందాం అని ప్రజల వద్దకు వెళ్లి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న బస్సు యాత్ర మంగళవారం మధ్యాహ్నం రాజోలు మండలం చేరుకుంది. ఈ బస్ యాత్రకు రాజోలు మండలం తాటిపాక సెంటర్ లో సిపిఐ ఏరియా కమిటీ, ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రాన్ని కాపాడుకుందాం.. దేశాన్ని రక్షించుకుందాం అనే నినాదంతో ప్రజల వద్దకు రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాలో 24 రోజుల పాటు ఈ బస్సు యాత్ర చేపట్టడం జరిగింది అన్నారు. అనంతరం తాటిపాక నుంచి భారీ బైక్ ర్యాలీ నడుమ పొదలాడ, సోంపల్లి, మీదుగా రాజోలు చేరుకుంది. శివకోడు లాకుల వద్ద కుంతలేశ్వరి ఆటో యూనియన్ సభ్యులు బస్ యాత్రకు ఘన స్వాగతం పలికారు. అనంతరం బస్ యాత్ర దిండి మీదుగా పశ్చిమ గోదావరి జిల్లా వెళ్ళింది. ఈ కార్యక్రమంలో పార్టీ సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, జె. సత్యనారాయణమూర్తి, సిపిఐ శ్రేణులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల వినియోగాన్ని నియంత్రించాలి

**ప్రజాశక్తి-అమలాపురం**

మాదకద్రవ్యాలు వాడకాన్ని పూర్తిగా నియంత్రించాలని జిల్లాస్థాయి అధికారులకు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూరు అజయ్ సూచించారు. మంగళ వారం స్థానిక కలెక్టరేట్ నందు నషా ముక్త భారత్ అభియాన్ లో భాగంగా నేషనల్ యాక్షన్ ప్లాన్ ఫర్ డ్రగ్స్ డిమాండ్ డి అడిక్షన్ ఓరియంటేషన్ కార్యక్ర మాన్ని జిల్లాస్థాయి అధికారులతో జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ డ్రగ్ డిమాండ్ తగ్గింపు కోసం కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసిందని దేశవ్యాప్తంగా 372 జిల్లాలపై నార్కోటిక్స్ ఔట్రీచ్ అవగాహన కార్యక్రమాలపై వైద్య ఆరోగ్యశాఖ ఇతర జిల్లా స్థాయి శాఖల తో కలిపి మాదకద్రవ్యాల వాడకం, నిర్మూలన కార్యక్రమాలపై అవగాహన పెంపొందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం మాదకద్రవ్యాల పై ఆధారపడిన వ్యక్తులను గుర్తించి కౌన్సిలింగ్ చికిత్సలు పునరావాసం కార్యక్రమాలపై దష్టి సారించిందన్నారు. మాదకద్రవ్యాల దుష్ప్రభావాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా అదనపు ఎస్‌పి ఖాదర్ బాషా మాట్లాడుతూ జిల్లాలో 72 కళాశాలలు లో డ్రగ్స్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్

డిసిహెచ్ఎస్ పద్మశ్రీ రాణి మాట్లాడుతూ స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి నందు డి అడిక్షన్ కేంద్రం పనిచేస్తుందని కేంద్రం పురోగతిని విశదీకరించారు. సైకాలజిస్ట్ డాక్టర్ సుందర్ రాజ్ మాట్లాడుతూ ఒక వ్యక్తి వ్యసనపరుడుగా మారడానికి ఎన్నో కారణాలు ఉంటాయన్నా రు. స్థానిక డిఎస్‌పి కె.అంబికా ప్రసాద్ మాట్లాడుతూ అన్ని శాఖలు సమన్వయంతో డ్రగ్స్ వినియోగాన్ని తగ్గించి యువతను కాపాడుకోవాల్సిన అంశాలపై దష్టి సారించాలని సూచించారు. ఉపాధ్యాయుడు కె.బాలరాజు ఒరియంటేషన్ గురించి అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ -1 విజేత భానుప్రకాష్‌రెడ్డికి ఘన సత్కారం

**ప్రజాశక్తి - అంబాజీపేట**

గ్రూప్-1 పరీక్షలలో విజయం సాధించి డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికైన ముమ్మిడివరం మండలం అనాతవరం సర్పంచ్ మిమ్మితి చిరంజీవి కుమారుడు భాను ప్రకాష్‌రెడ్డికి మాచవరం సర్పంచ్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సర్పంచ్ ల సమాఖ్య అధ్యక్షురాలు నాగాబత్తుల శాంతకుమారి సుబ్బారావు లు మంగళవారం పుష్పగుచ్ఛం అందించి సత్కరించి,. అభినందించారు. అనాతావరంలో జరిగిన ఈ కార్యక్రమంలో విజేత భాను ప్రకాశ్ రెడ్డి తల్లిదండ్రులైన చిరంజీవి,శాంతకుమారి దంపతులకు శాలువా కప్పి సత్కరించారు. సర్పంచ్ కుమారుడు గ్రూప్-1 లో విజేత కావడం, డైరెక్ట్ గా డిప్యూటీ కలెక్టరుగా ఎంపిక కావడం జిల్లాకేగర్వకారణమన్నారు. **ఉప్పలగుప్తం:** ఎపిపిఎస్‌సి గ్రూప్-1 ఫలితాల్లో ఐదో ర్యాంకు సాధించి డిప్యూటీ కలెక్టర్ గా ఎంపికైన అనాతవరం సర్పంచ్ మిమ్మితి చిరంజీవి కుమారుడు భాను ప్రకాశ్ రెడ్డి కి మంగళవారం అంబేద్కర్ జిల్లా సాధన సమితి మండల కన్వీనర్ కుంచే బాబులు ఆధ్వర్యంలో అభినందనలు తెలిపారు.

భాను ప్రకాష్ రెడ్డి, తల్లిదండ్రులకు సత్కరించిన దృశ్యం

అనాతవరం లోని భాను ప్రకాష్ రెడ్డి ఇంటి వద్ద భాను ప్రకాశ్ రెడ్డి కి దుశ్శాలువా కప్పి పూలమాలలతో సత్కరించారు. అభినందనలు తెలిపిన వారిలో సాధన సమితి సభ్యులు కొంకి ఏడుకొండలు, గుత్తాల సుభాష్ చంద్రరావు, దేవరపల్లి వెంకటేశ్వరరావు, రాంబాబు, తాళ్ల రవి, అయితాబత్తుల ముకుందరావు, శ్రీనివాసరావు, సువర్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

సిరిపల్లిలో 'ఎబెట్' పిచికారీ చేస్తున్న దృశ్యం

### దోమల నివారణకు చర్యలు

**ప్రజాశక్తి-అయినవిల్లి**

సిరిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో దోమల నివారణకు ఎబైట్ స్ప్రేయింగ్ ను మంగళవారం గ్రామ కార్యదర్శి సుజాత ఆధ్వర్యంలో స్ప్రేయింగ్ చేయించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామంలో పర్యటించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గుంతల్లో, తొట్టిలో నీటిని నిలవ ఉంచరాదని వర్షాకాలం కావడంతో దోమల వల్ల వచ్చే డెంగీ, మలేరియా జ్వరాల బారిన పడకుండా పరిసరాలును పరిశుభ్రంగా ఉంచుకోవాలని ద్వారా దోమలను నివారించవచ్చని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ వైద్య సిబ్బంది, ఎఎన్ఎం సుచరిత, యంల్‌హెచ్‌పి ప్రసన్న, సూపర్‌వైజర్ ప్రసాద్, లక్ష్మీనారాయణ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### పైపులైన్‌కు మరమ్మతులు

**ప్రజాశక్తి-మండపేట**

జెడ్.మేడపాడు గ్రామంలో రైల్వే గేటు వద్ద పైప్ లైనుకు పంచాయతీ అధికారులు మరమ్మతులు చేపట్టారు. పైప్ లైను పాడై తాగునీరు వథాగా పోతుందని స్థానికులు ఫిర్యాదు చేయడంతో సర్పంచ్ కంచర్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి అమర్నాథ్ చౌదరి మరమ్మతులు చేయించారు. సర్పంచ్ మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

### కార్టూ'నిజం'

కోడ్ ఉల్లంఘించారని కంప్లైంట్ ఇవ్వడానికొచ్చావ్టే... రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తేనే... దిక్కులేదు..!

## కొబ్బరి ఒలుపు కార్మికుల సమస్యలు పట్టని ప్రభుత్వాలు

**ప్రజాశక్తి-అయినవిల్లి**

తొత్తరమూడి సిద్ధివినాయక కొబ్బరి ఒలుపు సంఘం వద్ద 9 కొబ్బరి ఒలుపు కార్మిక సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా కార్యదర్శి గుదే దుర్గాప్రసాద్ ప్రతినిధిగా హాజరయ్యి కార్మిక సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లే విధంగా చర్చించారు. ప్రభుత్వాలు మారినప్పటికీ కొబ్బరి కార్మికుల సమస్య పై ఏ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చెందారు. కొబ్బరి ఒలుపు వత్తి ప్రమాదం కూడుకున్న పని అన్నారు. కోనసీమ జిల్లాలో 30 వేల మంది కార్మికులు కొబ్బరి వత్తి పై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. సెప్టెంబరు నుంచి డిసెంబర్ నెలలో పనులు లేక కొబ్బరి కార్మికులు పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొన్ని వత్తుల వారికి అర్థికంగా సహకారం ఇస్తున్నారు.కానీ కొబ్బరి కార్మికులకు గుర్తించకపోవడం కార్మికుల దురదష్టంకరమని ఆవేదన వ్యక్తం చెందారు. అందుకు

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

వలన దశల వారి ఉద్యమంతో రాష్ట్ర ప్రభుత్వం దష్టికి తీసుకెళ్ళే విధంగా నిరసన కార్యక్రమాలు చేయాలని నిర్ణయించారు. అనంతరం మండల నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నేదునూరి లోవ రాజు, కార్యదర్శి చిగురుమల్లి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు డి.సూర్యప్రకాష్ రావు, మల్లవరపు నాగరాజు, సహాయ కార్యదర్శి ఆకుల రాంబాబు, రాయి ఏడుకొండలు, కోశాధికారిగా మట్టపర్తి సుబ్రమణ్యం సూర్యనారాయణలను సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## అసత్య ప్రచారాలపై చర్యలకు వినతి

**ప్రజాశక్తి-అమలాపురం**

తనపై సామాజిక మాధ్యమాల్లో వస్తున్న అసత్య ప్రచారాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్‌పి సుధీర్‌ను మంగళవారం ఎపి కాపు, తెలగ, బలిజ, ఒంటరి, ఉపకులాల జెఎసి ఆంధ్రప్రదేశ్ ఐక్య కాపునాడు కన్వీనర్ వాద ప్రసాద్‌రావు కోరారు. నిరుద్యోగ పేద యువతకు ఏదో ఒక పని కల్పించే ఆర్థికంగా అభివృద్ధి పరిచి విద్యాపరంగా ముందుకు తీసుకువెళ్లాలని, ఆర్థికంగా ఎవరు సహాయం చేయకపోయినా ఉన్న దాంట్లోనే ఐక్య కాపునాడు నిర్వహిస్తున్నానని ప్రసాదరావు తెలిపారు. కాకినాడకు చెందిన పబ్బినీడి వెంకటేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ ఐక్య కాపునాడు వ్యవస్థాపక కన్వీనర్ అని, వాద ప్రసాదరావుకు ఐక్య కాపునాడు ఏ విధమైన సంబంధం లేదని సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఏమైనా కార్యక్రమాలు చేసినా.. నీవు జీవితంలో కోలుకో లేనట్లుగా చేస్తానని బెదిరిస్తున్నారని

ఎస్ పి కి ఫిర్యాదు చేస్తున్న ప్రసాదరావు

అన్నారు. ఆయన మాట వినకపోతే నాకు నేనుగా ఆత్మహత్య చేసుకొనేలా ఏర్పాటు చేస్తానని, వచ్చే ఎన్నికల్లో ఆయన చెప్పిన అభ్యర్థికి ఓటు వేయాలని, నేను ప్రచారం చేయాలని లేకపోతే నా అంతు చూస్తానని బెదిరిస్తున్నారని అన్నారు. పబ్బినీడి వెంకటేశ్వరరావు ద్వారా నాకు ప్రాణహాని, ఆయన బారి నుంచి రక్షించాలని వాదా ప్రసాదరావు ఎస్‌పిని కోరారు. ఆయన వెంట సంఘ నాయకులు గాదంశెట్టి కొండలరావు, ఆకుల రమేష్, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

పరామర్శిస్తున్న దుర్గాప్రసాద్ తదితరులు

### దింపు కార్మికుని కుటుంబానికి పరామర్శ

**ప్రజాశక్తి-ఐ.పోలవరం**

ఇటీవల కొబ్బరి చెట్టు పై నుంచి జారి పడి మృతి చెందిన దింపు కార్మికుడు కొమరగిరి గ్రామానికి చెందిన లంక సత్యనారాయణ కుటుంబసభ్యులను మంగళవారం సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గాప్రసాద్ పరామర్శించారు. ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని మారుతున్న కొబ్బరి కార్మికులను గుర్తించటంలేదని, వాళ్ల సమస్యలు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. సత్యనారాయణ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. రూ.10 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కుమారుల్లో ఒకరికి రాష్ట్ర ప్రభుత్వం సంస్థల్లో ఉద్యోగం కల్పించాలని, సిఐటియు జిల్లా కార్యదర్శి గుదే దుర్గాప్రసాద్ డిమాండ్ చేశారు.ఆయన వెంట ముమ్మిడివరపు సుబ్బారావు ఉన్నారు.

రాకెట్ నమూనాగా ద్రాక్షారామ విద్యార్థుల ప్రదర్శన

### ఇస్రో రాకెట్ నమూనాలో విద్యార్థుల ప్రదర్శన

**ప్రజాశక్తి-రామచంద్రపురం**

చంద్రయాన్ యాత్ర లో రాకెట్ నుంచి ల్యాండర్, రోవర్ విజయవంతంగా విడిపోతున్న సందర్భంగా ఇస్రో యాత్ర విజయవంతం కావాలని ప్రపంచంలో భారత కీర్తి నిలవాలని కోరుతూ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ద్రాక్షారామ విద్యార్థులు రాకెట్ నమూనాలో మంగళవారం ప్రదర్శన నిర్వహించారు. ఈ విధంగా రాకెట్ నమూనా ఏర్పాటు చేసిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు గుణ్ణం రాజేశ్వరి అభినందించారు. ఈ ప్రదర్శనను ఉపాధ్యాయులు వాడ్రేవు భాను గాయత్రి, పసుపులేటి మెహర్ సుజాత జిల్లా సైన్స్ అధికారి గిరజాల సుబ్రహ్మణ్యం, డ్రాయింగ్ మాస్టర్ ప్రసాద్, పీడీ ప్రసాద్ రెడ్డి రాజశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. చంద్రయాన్ 3 విజయవంతం కావడంతో విద్యార్థులు ఈ విధంగా తమ మద్దతును ఇస్రోకు తెలియజేశారు

### సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల నిరసన

**ప్రజాశక్తి - అంబాజీపేట**

ఎపి సమగ్ర శిక్షలో 2012 నుంచి డేటా ఎంట్రీ ఆపరేటర్స్, ఎమ్ఐఎస్ కో ఆర్డినేటర్స్, మండల అకౌంటెంట్, ఎంఆర్‌సి అసిస్టెంట్, సిఆర్‌పి లుగా కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్నారు. తమను రెగ్యులర్ చేయాలని మంగళవారం అంబాజీపేట మండల వనరుల శాఖ కార్యాలయం వద్ద భోజన విరామ సమయంలో శాంతియుత నిరసన చేశారు. క్రమబద్ధీకరణ చేయాలని, ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డులు కల్పించాలని, తదితర డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, ఎంపిడిఒ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ వీరేశ్వరరావు, ఎంఇఒ-1 కె.వెంకటేశ్వరరావు, ఎంఇఒ-2 మోకా ప్రకాష్‌లకు వినతి పత్రం అందజేశారు.

### అంగన్‌వాడీ పోస్టులకు నోటిఫికేషన్

**ప్రజాశక్తి-కపిలేశ్వరపురం**

మండపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఖాళీగా ఉన్న 1. అంగన్‌వాడీ కార్యకర్త పోస్ట్‌కు, 5 అంగన్‌వాడీ ఆయా పోస్టుల కు ఈనెల 23 నుండి 30వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని ఐసిడిఎస్ సిడిపిఒ ఎ.గజలక్ష్మి తెలిపారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ అంగనవాడి పోస్టుల షెడ్యూల్ ను వివరించారు. మరిన్ని వివరాల కోసం ఐ సి డి ఎస్ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు.

### పలుచోట్ల టిడిపి ఆధ్వర్యంలో 'మహాశక్తి'

**ప్రజాశక్తి-యంత్రాంగం**

జిల్లాలో పలుచోట్ల టిడిపి ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా మహాశక్తి చైతన్య రథయాత్ర మంగళవారం నిర్వహించారు. ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వివరాలు ఇవి.. **కొత్తపేట:** పేదోడు సొంత ఇల్లు నిర్మించుకోవాలన్న కలను వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు సత్యానందరావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఖండ్రిగ గ్రామంలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా జరిగిన మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి బండారు సత్యనందరావు మహిళలతో కలసి పాల్గొని ఇంటింటికీ తిరుగుతూ మహాశక్తి పథకాలను వివరించి, కరపత్రాలను పంచడం జరిగింది. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** జగన్ పాలనలో రాష్ట్రాభివద్ధి శూన్యమని, చంద్రబాబు తోనే రాష్ట్రావద్ధి సాధ్యమని టిడిపి నాయకులు రెడ్డి ప్రసాద్, ముత్యాల వెంకట్రావు తదితరులు పేర్కొన్నారు. వడ్లమూరు, నిడసనమెట్ట గ్రామాల్లో నిర్వహించిన మహాశక్తి కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు విత్తనాల వాణి శ్రీదేవి , షేక్ వలీ జాని, నక్కిరెడ్డి కనకవల్లి, దండంకి వీరలక్ష్మి, అల్లూరి రామకష్ణ చౌదరి, కామరాజు తదితరులు, పాల్గొన్నారు. **రామచంద్రపురం:** కె.గంగవరం మండలంలోని పాణింగపల్లి గ్రామంలో భవిష్యత్తుకు భరోసా కార్యక్రమం నిర్వహించారు. టిడిపి ప్రకటించిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయాలని ఉద్దేశంతో ఏర్పాటుచేసిన మహాశక్తి చైతన్య యాత్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం నియోజకవర్గ ఇన్ ఛార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు పాణింగపల్లి గ్రామం లో నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి ప్రకటించిన మేనిఫెస్టో ను కరపత్రాల ద్వారా ఇంటింటి పంపిణీ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు జాస్తి విజయలక్ష్మి , బలుసు నళినీ కుమారి , బళ్ల లక్ష్మి, వంజరపు రాజేశ్వరి, దొమ్మలపాటి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఖండ్రిగ గ్రామంలో మాట్లాడుతున్న బండారు

### గర్భకోశ వ్యాధులపై అవగాహన

**ప్రజాశక్తి-మండపేట**

పిఎంపి అసోసియేషన్ మండపేట, ఆలమూరు, కపిలేశ్వరపురం, రాయవరం మండలాల ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఇన్ మి హాస్పిటల్లో మండల అధ్యక్షులు కోన సత్యనారాయణ అధ్యక్షతన వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో గైనకాలజిస్ట్ డాక్టర్ జ్యోతిర్మయి మాట్లాడుతూ మహిళలు ఎక్కువగా ఇబ్బందులకు గురయ్యే గర్భకోశ వ్యాధుల గురించి తెలిపారు. నేడు మహిళలు ఇబ్బంది పడే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ గురించి, రొమ్ము క్యాన్సర్ గురించి వివరించారు. మెనోపాజ్ సమయంలో వచ్చే సమస్యలపై వివరించారు. అనంతరం సంఘ సభ్యులు డాక్టర్ జ్యోతిర్మయి దంపతులను అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి అసోసియేషన్ 60 సంవత్సరాల సావనీర్ అందజేశారు. కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ ఐ.విశ్వనాథరావు, గంగుమళ్ళ రాంబాబు, ఎమ్.సత్యనారాయణ, సూరంపూడి వీరభద్రరావు, బివి.రమణ, వికె.రాజు, ఆర్ఎల్ నారాయణ పాల్గొన్నారు.

### పేదలకు చీరల పంపిణీ

**ప్రజాశక్తి - మామిడికుదురు**

పాశర్లపూడిలో మంగళవారం సినీ నటుబు చిరంజీవి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. నగరం ఎఎంసీ మాజీ ఛైర్మన్ కొమ్ముల కొండలరావు ఆధ్వర్యంలో పేదలకు చీరలు పంపిణీ చేశారు. అప్పనపల్లి గాంధీ బొమ్మ సెంటర్లో రాజోలు తాలూకా చిరంజీవి సేవాసమితి అధ్యక్షులు గుండాబత్తుల తాతాజీ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సమాఖ్య అధ్యక్షులు అడబాల తాతకాపు, పెదపట్నంలంక ఎంపిటిసి సభ్యుడు కొమ్ముల జంగమయ్య, జాలెం శ్రీనివాసరావు, కంకిపాటి నరసింహారావు, కొమ్ముల రాము, టి.బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

పాశర్లపూడిలో చీరలు పంపిణీచేస్తున్నదృశ్యం

సమీక్షలో పాల్గొన్నఆర్‌డిఒ, ఇతర అధికారులు

### బిఎల్‌ఒలతో ఆర్‌డిఒ సమీక్ష

**ప్రజాశక్తి-ఆత్రేయపురం**

మండలంలోని గ్రామాల బూత్ లెవెల్ అధికారులతో కొత్తపేట ఆర్‌డిఒ, ఇఆర్‌ఒ ఎం.ముక్కంటి, మరియు తహశీల్దార్ డివిఎన్ అనిల్ కుమార్ మంగళవారం సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు బూత్ లెవల్ అధికారులు గ్రామాలలో ఇంటింటికి వెళ్లి 18 సంవత్సరాలు వయసుగల ప్రతి ఒక్కరికి కొత్త ఓట్ల కోసం దరఖాస్తు చేయడంతో పాటు ఓటర్ లిస్ట్ నందు మరణించిన వారి పేర్లు , మైగ్రేషన్ మరియు డూప్లికెట్. ఓట్లను తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు ఈ సమావేశంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ భవాని, విఆర్‌ఒలు విజయ్ పరంజ్యోతి, ఏలియ్య దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

## 'గంగిరెద్దుల' సామాజిక వర్గానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**ప్రజాశక్తి - అంబాజీపేట**

గంగిరెద్దుల సామాజికి వర్గానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర టిడిపి బిసి సాధికార సమితి ఎంబిసి డైరెక్టర్ యడ్లపల్లి తుక్కియ్య మండపేటలో టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబుకు ఎంఎల్‌ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు, అమలాపురం పార్లమెంట్ ఇంచార్జ్ గంటి హరీష్ మాధుర్ ల సమక్షంలో వినతి పత్రం అందజేశారు. ఎపిలో లక్షా 12 వేల జనాభా కలిగి ఉన్న గంగిరెద్దుల వారిని బిసి(ఎ)జాబితాలో చేర్చాలని గుర్తు చేశారు. టిడిపి హయాంలోనే గంగిరెద్దుల సంక్షేమానికి కషి చేశారన్నారు. గడిచిన నాలుగేళ్ల వైసిపి పాలనలో మా కులాలకు ఏ విధమైన న్యాయం జరగలేదని అన్నారు.

## నేరాలు ఘోరాలు

### సబ్‌స్టేషన్‌పై దాడి చేసిన వ్యక్తుల అరెస్ట్

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

అమలాపురం రూరల్ మండలం కామనగరువు గ్రామం అబ్బిరెడ్డి రామదాసు కాలనీలో ఉన్న సబ్ స్టేషన్‌పై దాడి చేసిన నలుగురిని అరెస్టు చేశామని ఎస్ఐ పరదేశి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు సోమవారం రాత్రి కరెంటును నిలిపేయడంతో కామనగరువు కరక్కాయ పేటకు చెందిన గొల్లపల్లి లక్ష్మీ నాగభూషణం, భీమవరపు అమృతరావు, కొనుకు వర్ధన్, కొనుకు నవీన్ సబ్ స్టేషన్ వద్దకు వచ్చారు. విద్యుత్‌ను ఎందుకు ఆపేశారంటూ గేట్లను తన్నుకుంటూ లోనికి వచ్చారు.షిఫ్ట్ ఆపరేటర్‌పై దాడి చేశారు. కుర్చీలు, మీటర్లు ఇతర సామగ్రిని విసిరేశారు. సిబ్బంది సమాచారంతో పోలీసులకు అక్కడికి చేరుకుని నిందితులను అరెస్టు చేశారు. గాయపడిన షిఫ్ట్ ఆపరేటర్ చీకట్ల శిరీష్‌ను ఆసుపత్రికి తరలించారు. అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

### గుర్తు తెలియని మహిళా మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - రామచంద్రపురం

గుర్తు తెలియని మహిళా మృతదేహం కొత్తూరు జంక్షన్ డంపింగ్ యార్డ్ పక్కన గల కాలువలో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మృతురాలి వయస్సు 45 నుంచి 50 మధ్య ఉంటుందన్నారు. విఆర్ఒ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. వివరాలు తెలిసినవారు ఎవరైనా ఉంటే 08857 242333, 9440796589 నంబర్లను సంప్రదించాలన్నారు.

### 'మహాశక్తి'తో భవిష్యత్తుకు గ్యారెంటీ

ప్రజాశక్తి - కాకినాడ

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన మహాశక్తితో భవిష్యత్తుకు గ్యారెంటీ లభిస్తుందని మాజీ మేయర్ సుంకర పావని అన్నారు. 34వ డివిజన్ మెజెస్టిక్ వీధిలో మినీ మేనిఫెస్టోపై కరపత్రాలు పంచుతూ ఆమె ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మినీ మానిఫెస్టోను ప్రజల వద్దకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి టిడిపి కార్యకర్తపైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం సభ్యులు పార్వతి, సాన లక్ష్మి, రిక్క అమ్మాజి,తోట అమ్ములు, బురిడీ కాంతం, బొజ్జరాజు సతీష్, మహిళలు పాల్గొన్నారు.

### దళిత కాలనీలో మౌలిక వసతుల కోసం ప్రదర్శన

ప్రజాశక్తి - పెద్దాపురం

ఆనూరు దళితపేటలోని ప్రభుత్వ భూమిలో ఇల్లు నిర్మించుకుని 20 ఏళ్లుగా జీవిస్తున్నప్పటికీ అధికారులు కాలనీలో మౌలిక వసతులు కల్పించట్లేదని వెంటనే సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌సిఎస్ డివిజన్ కార్యదర్శి దేశెట్టి సురేష్ మాట్లాడారు. ఈ కాలనీలో 150 దళిత కుటుంబాలు ఇళ్లు నిర్మించుకుని జీవిస్తున్నాయన్నారు. అనేక పోరాటాలు చేయగా 80 కుంబాలకు మాత్రమే పట్టాలు ఇచ్చారన్నారు. మిగిలిన 70 మందికి వెంటనే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కాలనీలో మరుగుదొడ్లు, డ్రెయినేజీలు, రోడ్లు వంటి మౌలిక వసతులు లేవన్నారు. వెంటనే అధికారులు స్పందించి ఈ సమస్యల పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పైడిమల్ల బుల్లి సత్తెయ్య,పైడిమల్ల నాగరాజు, సత్యవతి,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### 67 మందికి ధ్రువపత్రాల అందజేత

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

కొత్తపల్లి మండలం, ములపేటలోని అరబిందో ఫార్మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా నైపుణ్యాభివృద్ధి కేంద్రం, ప్రతిభ కేంద్రాల ద్వారా శిక్షణ పూర్తి చేసుకున్న 67 మందికి మంగళవారం ధ్రువీకరణ పత్రాలను లైఫియాస్ ఫార్మ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ అములూరు భాస్కరరావు, అందించారు. ఆయన మాట్లాడుతూ యువతకు అవసరమైన నైపుణ్యాలను సమకూర్చుకుని, ప్రయివేటు, ప్రభుత్వ రంగాల్లో అవకాశాలను అన్వేషించడానికి ఈ కేంద్రం చేస్తున్న కషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంకు మేనేజర్ ధర్మారావు, అరబిందో ప్రతినిధులు పాల్గొన్నారు.

### వెట్టిచాకిరి, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి

ప్రజాశక్తి - పెద్దాపురం

వెట్టి చాకిరి, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కార్మిక శాఖ అధికారి వి.పద్మావతి అన్నారు. వెట్టి చాకిరికి, బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా కార్మిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం స్థానిక దర్గా సెంటర్, మార్కెట్ సెంటర్లలో నిర్వహించిన అవగాహన సదస్సుల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. చైల్డ్ లేబర్ యాక్ట్ ప్రకారం 18 ఏళ్లలోపు పిల్లలతో పనులు చేయించరాదన్నారు. బాలలతో పనులు చేయిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ సదస్సుల్లో ఎఎల్ఎస్‌సి కో-ఆర్డినేటర్ కె.హరికృష్ణ, వసతి గహ సంక్షేమాధికారి సిహెచ్.ఉమాదేవి, డిసిపిఒ జి.క్రాంతిలాల్, ఎఎస్ఐ వివి.రమణ, మండల విద్యాశాఖాధికారి- 2 చౌదరి తదితరులు పాల్గొన్నారు.

### డయల్ యువర్ కలెక్టర్ ఫిర్యాదులకు పరిష్కారం

ప్రజాశక్తి - కాకినాడ

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో నమోదైన ఫిర్యాదులు, అర్జీల పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో 10:30 గంటల నుంచి 11.30 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. జిల్లాల్లో వివిధ ప్రాంతాల నుంచి 16 మంది సమస్యలను కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల్ని నేరుగా తెలుసుకునేందుకు డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని ప్రతి మంగళవారం నిర్వహిస్తున్నమన్నారు. సమస్యలను పరిష్కారం నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు పంపించామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ కె.శ్రీధర్‌రెడ్డి, కలెక్టరేట్ ఎఒ జిఎస్ఎస్.శ్రీనివాసు, వివిధ సెక్షన్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్వాలిటీ విద్యకు కేరాఫ్ జెఎన్‌టియుకె

## నేడు 15వ వ్యవస్థాపక దినోత్సవం

విసి ప్రసాదరాజు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఎంతో ఘన చరిత్ర కలిగిన జెఎన్‌టియుకె సాంకేతిక విద్యారంగంలో నాణ్యమైన విద్యకు కేరాఫ్‌గా నిలిచింది. విద్యారంగంలో కాలానుగుణంగా వస్తున్న మార్పులను అందిపుచ్చుకుంటూ ఆధునిక సంస్కరణలు చేపడుతూ తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. అత్యాధునిక బోధనా పద్ధతులను చేపట్టడమే కాకుండా విద్యార్థులకు ఉపాధి కల్పనే ధ్యేయంగా దూసుకుపోతోంది. నేడు 15వ వ్యవస్థాపన దినోత్సవానికి సిద్ధమవుతోంది.

జెఎన్‌టియుకె 57 బ్యాచిలర్ ప్రోగ్రామ్స్, 144 పేజీ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తూ 100 ఇంజినీరింగ్ పార్మస్, మేనేజ్ మెంట్ అనుబంధ కళాశాలలు, 22 లక్షల మంది విద్యార్థులను కలిగిన యూనివర్శిటీగా పేరొందింది. యూనివర్శిటీ అభివృద్ధి, నూతన కోర్సులు, జెఎన్‌టియుకె ప్రగతి తదితర విషయాలను విసి జివిఆర్.ప్రసాదరాజు వివరించారు.

**విదేశీ వర్సిటీలతో ఎంఒయులు**

స్వీడన్, అమెరికా, జర్మన్ వర్సిటీలతో ఇప్పటికే ఒప్పందాలు చేసుకున్నాం. విద్యార్థులు ఇక్కడ బిటెక్ పూర్తి చేసుకుని జర్మనీలో ఎంటెక్ చేసే అవకాశం ఉంది. ఇలా చేసిన వారికి రూ.కోటి వేతనంతో ఉద్యోగాలు లభించే అవకాశం ఉంది. జెఎన్‌టియుకె తరపున 50 మందికి శిక్షణ ఇస్తే అందులో 20 మంది ఎంపికయ్యారు. జర్మన్ యూనివర్శిటీ కష్టా, అమెరికాలో సిలికా ఆంధ్ర, ఆయోగా యూనివర్సిటీ, బిటిఎస్ స్వీడన్‌తో ఒప్పందాలు చేసుకున్నాం. ఒక విద్యార్థి మూడేళ్లు ఇక్కడ చదివితే, స్వీడన్లో ఒక ఏడాది చదువుతారు. దీనివల్ల ఇక్కడి ఇంజినీరింగ్, అక్కడ బిఎస్ డిగ్రీ లభిస్తాయి.

**చదువు, క్రీడలకు ప్రాధాన్యం**

జాతీయ విద్యా విధానంలో విద్యార్థి సామర్థ్యానికి అనుగుణంగా కోర్సు ఎంపిక చేసుకునే వీలుంది. క్యాంపస్ కళాశాలలో ప్లేస్మెంట్ శిక్షణతో విద్యార్థిలో భావవ్యక్తీకరణ నైపుణ్యం. సబ్జెక్టు, కోడింగ్‌లో నైపుణ్యం పెరుగుతాయి. చదువుతోపాటు క్రీడలు యోగా, సాంస్కతిక కార్యక్రమాలకు ప్రాధాన్యమిస్తున్నాం. క్రీడల్లో రాణించిన వారికి 1.5 క్రెడిట్లు ఇస్తున్నాం.

**ఎఐపై కోర్సులు**

ప్రస్తుతం ప్రపంచమంతా కృత్రిమ మేధ(ఎఐ)పై ఆసక్తి చూపిస్తోంది. దీంతో బి.టెక్ టెక్లో ఎఐ, మెషిన్ లెర్నింగ్ ప్రోగ్రాం ప్రారంభించాం. ప్రస్తుత జనరేషన్‌కు అవసరమైన, నాలెడ్జిని పెంచుకునే ప్రోగ్రామ్స్‌ను ప్రారంభిస్తున్నాం. అనుబంధ కళాశాలలకు ఎఐ మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్ సిలబస్‌ను అందిస్తున్నాం.

**అభివృద్ధి పనుల నిర్వహణ**

వర్సిటీలో రహదారులు, కాలువల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. 1,500 మంది సామర్థ్యంతో కాన్వొకేషన్ హాల్, జి ప్లస్ 5 హాస్టల్ నిర్మాణం జరుగుతోంది. రూసా పేజీ హాస్టల్ నిర్మాణం, బాలికలకు సెంట్రలైజ్డ్ మెస్ పనులు ప్రారంభించేలా చూస్తున్నాం. ఇండస్ట్రీ స్పాన్సర్డ్ కల్చర్ ఇక్కడా తీసుకొస్తున్నాం. క్యాంపస్‌ను గ్రీన్ హౌస్గఆ మార్చేందుకు జెన్కో, సునీల్ మదర్ ట్రస్టు సిఎస్ఆర్ నిధులతో పనులు చేపడుతున్నారు.

**అంకురాలకు ప్రోత్సాహం**

యూనివర్సిటీలో డిజైన్ ఇన్నోవేషన్ సెంటర్ ఉంది. ఇంక్యుబేషన్స్ సెంటర్లో నిపుణులను నియమించాం. ఇన్నోవేషన్ సెంటర్ ద్వారా రూ.10 కోట్లు వచ్చింది. విదేశీ భాగస్వామ్య ప్రాజెక్టులతో నిధులు వచ్చాయి. వీటితో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నాం.

**31 నుంచి తరగతులు**

ఎంసెట్ ప్రవేశాల కౌన్సెలింగ్ ప్రకారం ఈనెల 31న విద్యార్థులకు తరగతులు ప్రారంభమవుతాయి. కౌన్సెలింగ్ ఆలస్యం అయ్యింది. ఆ ప్రభావం విద్యా సంవత్సరంపై పడకుండా చర్యలు తీసుకున్నాం. పిల్లల అభిరుచులకు అనుగుణంగా తల్లిదండ్రులు అవకాశం ఇవ్వాలి. మన నిర్ణయాలు, ఆలోచనలను పిల్లలపై రుద్దడం తగదు.

# ఎడ్యుకేషనల్ హబ్‌గా రాజమహేంద్రవరం

- సెప్టెంబరు 1 నుంచి 150 మంది మెడికోలకు తరగతులు ప్రారంభం
- ప్రభుత్వ వైద్య కళాశాల వసతి గృహాలను, తరగతి గదులను పరిశీలించిన ఎంపీ, కలెక్టర్

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

రానున్న రోజుల్లో ఎడ్యుకేషనల్ హబ్ గా రాజమహేంద్రవరం ప్రత్యేకత సాధించడంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ కీలకం కానున్నదని జిల్లా కలెక్టర్ డా కె.మాధవీలత, ఎంపీ మార్గాని భరత్ రామ్‌లు పేర్కొన్నారు. మంగళవారం ఉదయం స్థానిక ప్రభుత్వ మెడికల్ కళాశాల బోధనాసుపత్రిని ఎంపీ మార్గాని భరత్ రామ్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె.మాధవీలత మాట్లాడుతూ, సెప్టెంబర్ ఒకటవ తేదీ నుంచి మెడికల్ కాలేజీలో మొదటి ఏడాది మెడికల్ విద్యార్థులకు బోధనా తరగతులు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే ఇప్పటికే మెడికో ల కోసం బాలికలకు, బాలురకు తాత్కాలికంగా వసతి గృహాలను ఏర్పాటు చేయండం జరిగిందన్నారు. మెడికోలకి చెందిన బోధనా తరగతులను సిద్ధం చేసి, అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతోందన్నారు. కొత్తగా ఏర్పాటైన తూర్పు గోదావరి జిల్లా కి మెడికల్ కళాశాల ఏర్పాటు ఒక మంచి పరిణామం అన్నారు. రానున్న రోజుల్లో ఎడ్యుకేషనల్ హబ్ గా తీర్చిదిద్దే ప్రయత్నం లో మెడికల్ కాలేజీ ఎంతో దోహదం చేస్తుందని మాధవీలత తెలిపారు. ఈ ఏడాది తొలి బ్యాచ్ లో చేరే విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా తగిన అన్ని చర్యలను తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ, రాజమహేంద్రవరం నగర స్థాయిని మరింత పెంచే విధంగా మన జిల్లాలో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు శుభ పరిణామని పేర్కొన్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో హాస్టల్ నిర్మాణంలో కొన్ని మార్పులను సూచించామన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కె.దినేష్ కుమార్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. సౌభాగ్యలక్ష్మి, ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్.రమేష్, ఎపిఎంఎస్ఐడిసి సూపరింటెండెంట్ ఇంజినీర్ ఎస్.సుబ్రహ్మణ్యం, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.చంద్ర మౌళి, స్థానిక నాయకులు గూడూరి శ్రీనివాస్, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ నమోదుకు 658 దరఖాస్తులు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం నియోజకవర్గ పరిధిలో కొత్తగా ఓటర్ నమోదు కోసం 658 దరఖాస్తులు అందాయని నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, ఆర్‌డిఒ జె.సీతారామారావు తెలిపారు. మంగళవారం ఆర్‌డిఒ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్వేలో మరణించిన వారు,శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారిని 812 మందిని గుర్తించామన్నారు. ఓటర్ జాబితాలో సవరణలు కోసం 296 దరఖాస్తులు వచ్చాయన్నారు. నియోజకవర్గం వెలుపల చిరునామా మార్పుకు సంబంధించి 178 దరఖాస్తులు అందాయన్నారు. ఈ దరఖాస్తులకు సంబంధించిన వివరాలను అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశామని తెలిపారు. వీటిపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరామన్నారు. 2024 జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండిన వారందరూ ఓటరుగా నమోదుకు అర్హులన్నారు. ఈ సమావేశంలో తహశీల్దార్ వి.జితేంద్ర, మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర, మున్సిపల్ మేనేజర్ జ్యోతిరాణి, ఎన్నికల డిటి కాంతారావు, జడ్‌పిటిసి సభ్యులు గవరసాన సూరిబాబు, చింతా శ్రీనివాసరావు,టిడిపి పట్టణ అధ్యక్షుడు రంది సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**పాస్‌పోర్టు పోయినది**

తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి రూరల్ మండలం, ధవళేశ్వరం గ్రామం కడలి సూర్య నారాయణమూర్తి, తండ్రి: వెంకటరావు ఫుడ్ గొడౌన్స్ (FCI) ఎదురుగా సంజయ్ నగర్ ప్రాంతానికి చెందిన నాయొక్క **పాస్‌పోర్టు నెం. R9340874** తో విశాఖపట్నం వారు ఇచ్చియున్నారు. నా యొక్క పాస్‌పోర్టు తీసుకొని సంజయ్ నగర్ నుండి ధవళేశ్వరం జిరాక్సు నిమిత్తం వెళ్ళు తుండగా మార్గమధ్యలో పడిపోయినది. ఎవరికైనా దొరికన ఎడల మా అడ్రసుకు అందజేయగలరు.

**సెల్: 72888 36435**

## యానాం వార్తలు

శిక్షణకు హాజరైన ఇన్విజిలేటర్లు

### ఇన్విజిలేటర్లకు శిక్షణ

పుదుచ్చేరి పాలనాసంస్కరణల విభాగం ఈనెల 27న 165 ఎల్‌డిసి, 55 స్టోర్ కీపర్ పోస్టుల భర్తీకి పరీక్షలను నిర్వహించనుంది. దీని కోసం యానాంలో పది పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల్లో విధులు నిర్వహించే ఇన్విజిలేటర్లు, ఇతర ఉద్యోగులకు మంగళవారం శిక్షణ ఇచ్చారు. స్థానిక సర్వ శిక్ష అభియాన్ కాన్ఫరెన్స్ హాల్లో పరిపాలనాధికారి, రీజనల్ కో-ఆర్డినేటర్ ఆర్.మునిస్వామి తదితరులు శిక్షణ ఇచ్చారు.

### స్కూల్ జోన్ క్రికెట్ టోర్నీ ప్రారంభం

స్థానిక పిఎన్ మెట్టకూరు హైస్కూల్ క్రీడా మైదానంలో స్కూల్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్ఎఒ మునిస్వామి, విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్ హాజరై ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. క్రీడా కారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ స్కూల్ జోన్ క్రికెట్ టోర్నమెంట్లో పాఠశాల, కళాశాలల క్రీడాకారులు పాల్గొన్నారన్నారు. మొత్తం 15 టీంలు తలపడనున్నట్లు తెలిపారు. మొదటిరోజు రెండు మ్యాచ్‌లు నిర్వహించామన్నారు. మంగళవారం మొదటి మ్యాచ్ సాయి విద్యానికేతన్, మెట్టకూరు హైస్కూల్ జట్లు తలపడగా మెట్టకూర్ హైస్కూల్ విజయం సాధించిందన్నారు. రెండవ మ్యాచ్ సాయి జూనియర్ కాలేజ్, శారదా విద్యానికేతన్ తలపడగా సాయి జూనియర్ కాలేజ్ ఘన విజయం సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో పిఇటిలు చింతా వెంకన్న, ఐవికె.మోహన్, వరప్రసాద్, సత్యనారాయణ, భాస్కర్ పాల్గొన్నారు.

### వచ్చేది టిడిపి ప్రభుత్వమే : బండారు

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

రానున్నది టిడిపి ప్రభుత్వమేనని, మళ్లీ పెద్దాపురం ఎంఎల్‌ఎగా చినరాజప్ప విజయం సాధిస్తారని మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. పి.వేమవరం గ్రామంలో మంగళవారం రాత్రి ముసిరెడ్డి శ్రీరాములు, రాంబాబుల ఆధ్వర్యంలో వందలాదిమంది టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అధ్యక్షతన అట్టహాసంగా ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బండారుతో పాటూ ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప, మాజీ ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు తదితరులు హాజరయ్యారు.

### కొత్తపల్లిలో పుంగనూరు దూడల సందడి

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

కొత్తపల్లికి చెందిన గవర ఆంజనేయులు,గవర రాంబాబు రైతులకు పుంగనూరు జాతికి చెందిన రెండు ఆవు దూడలు కొత్తపల్లిలో సందడి చేస్తున్నాయి. ఒడిశాకి చెందిన ఒక నల్ల ఆవును రెండేళ్ల క్రితం కొత్తపల్లికి తీసుకొచ్చినట్లు రైతు రాంబాబు తెలిపారు. ఈ ఆవు దూడకు జన్మనిచ్చిందన్నారు. ఈ దూడ రూ.2లక్షల పైబడి ధర పలుకుతుంది.

గవర రాంబాబుకు చెందిన అదే రైతుకు స్వాతంత్ర దినోత్సవం రోజు నాడు మరో పుంగనూరు ఆవు దూడ జన్మనిచ్చింది.ఈప్రాంతానికి చెందిన అవును ఏడాది క్రితం తన పొలానికి తీసుకొచ్చినట్లు తెలిపాడు. ఇటీవల ఐదు రోజుల క్రితం ఆ అవుకు పుంగనూరు జాతికి చెందిన ఆవు దూడ జన్మనిచ్చినట్లు రైతు తెలిపారు. ఈ దూడ అడుగున్నర ఎత్తు, రెండు అడుగులు పొడవు ఉంది.

పుంగనూరు దూడలతో రైతు

### పోలేకుర్రులో గడప గడపకూ మనప్రభుత్వం

ప్రజాశక్తి- తాళ్లరేవు

పోలేకుర్రలో మంగళవారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ పొన్నాడ సతీష్‌కుమార్ పాల్గొన్నారు. ఇంటింటా తిరిగి కరపత్రాలు పంచుతూ ప్రభుత్వ పథకాలను వివరించారు. వాటి అమలు తీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా పంచాయతీకి వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపులా డ్రెయినేజీ నిర్మించాలని ప్రజలు కోరారు. పుంతకు రోడ్డు నిర్మించి ప్రజల దీర్ఘకాల సమస్య తీర్చాలని ఆ ప్రాంత మహిళలు కోరారు. దీనికి ఆయన స్పందించారు. రహదారి నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలని సర్పంచ్ వెంటపల్లి నూకరాజును ఎంఎల్‌ఎ ఆదేశించారు. ఇదే ప్రాంతంలో హౌసింగ్ రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఆయన మాట్లాడుతూ స్థానికంగా ఉన్న ప్రజల సమస్యలను పరిష్కరించడానికి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు బల్ల సంధ్యారాణి, ఎరికే దుర్గ వీరబాబు, దడాల ప్రసన్నకుమార్, ఎంపిపి రాయుడు సునీత, నాయకులు గంగాధర్, కాదా గోవింద్‌కుమార్, ధూళిపూడి బాబి, కె.నాగరాజు, పంపన రామకృష్ణ, బాలసుబ్రమణ్యం, పోతుల రత్నకుమారి, పంచాయతీ కార్యదర్శి జ్యోతి సుధా,హౌసింగ్, సచివాలయం సిబ్బంది, యానిమేటర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

### ఘనంగా చిరంజీవి పుట్టిన రోజు

ప్రజాశక్తి - పెదపూడి, కరప

యువత రక్తదానం చేసి ప్రాణాపాయస్థితిలో ఉన్న వారిని ఆదుకోడానికి ముందుకు రావాలనొకినాడ రెడ్ క్రాస్ చైర్మన్ రామారావు అన్నారు. సినీనటుడు చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా జి.మామిడాడలో లయన్స్ క్లబ్, చిరంజీవి యువత ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ తలసేమియా పిల్లల కోసం ఈ రక్తదాన శిబిరం నిర్వహించారన్నారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి యువత ప్రతినిధి రావాడ నాగు. క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

**కరపలో** మెగాస్టార్ చిరంజీవి జన్మదిన పురస్కరించుకుని కరప కనకదుర్గమ్మ గుడి వద్ద చిరంజీవి యూత్ ఏర్పాటు చేసిన వేడుకల్లో ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ బొండా సూర్యరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పారిశుధ్య కార్మికులకు నిత్యా అవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు, నక్క సత్తిబాబు, సాదే లోహిదాస్‌కుమార్, పెంకె సత్తిబాబు,నక్కా శ్రీను బాబు, పాట్నీడి ప్రకాష్, పి.సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

**మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి పిఠాపురం వారి కోర్టులో**
**E.P. 9/2022 in O.S. 130/2007**
Between:
**నరిసె సోమేశ్వరరావు** ...డిక్రీహోల్డర్
మరియు
**పైల ఏసుబాబు** ...జడ్జిమెంట్‌డెట్టార్
**JDr :**
**పైల ఏసుబాబు,** S/o. సత్యం, హిందూ, వయస్సు 65 సం॥లు, వ్యాపారం, డో.నెం. 1-46-10, సీతారాంపురం, సమ్మంగి వారి వీధి, తుని, తుని మండలం, తుని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిధి
**నోటీసు**
పై నెంబరు గల Execution Petitionలో DHr మీ మీద దాఖలు చేసుకున్న పిటీషన్‌లో మీకు శ్రీ కోర్టువారు మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినప్పటికీ మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున పై నెంబరు గల E.P. **ది. 05-09-2023వ** తేదీన వాయిదా అయి ఉన్నది. కావున ఆరోజు **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయంగా గానీ లేదా ప్లీడరు గారి ద్వారా గానీ కోర్టులో హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని యెడల పై E.P. మీకు పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.
ఇది శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం జారీచేయబడిన నోటీసు.
**పి.వి.ఎస్.ఆర్. మూర్తి,** అడ్వకేట్
పిఠాపురం. డో.నెం. 4-2-133, కుచివారి వీధి,
ది.16-8-2023 పిఠాపురం. సెల్: 9848006149

**IN THE COURT OF THE 2nd ADDITIONAL SENIOR CIVIL JUDGE, KAKINADA**
**I.A.No.472 / 2022 in O.S. No.123 / 2022**
Between:
**1) Dwarampudi Veeraraghava Reddy**
**2) Dwarampudi Suryakumari**
...Petitioners/Plaintiffs
and
**Nallamilli Venkata Ramakrishna Reddy** and Others ...Respondents/Defendants
**To:**
**Nallamilli Venkata Ramakrishna Reddy,** S/o. Subba Reddy, aged 53 yrs., Business, R/o. D.No.13-225, Lakshminarsapuram, Gollalamamidada, Pedapudi Mandal - 533 344.
పై నెంబరు దావా పిటిషన్ I.A. No.472/2022లో రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయు చున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది. **08-09-2023** తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.
(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
**సి.హెచ్.సాయిబాబారెడ్డి**
**ఎన్.వి.ప్రసాద్‌రెడ్డి**
**అడ్వకేట్స్, కాకినాడ, సెల్: 9490904444**

**IN THE COURT OF 6TH ADDL. DISTRICT JUDGE : KAKINADA**
**G.O.P. No. 26/2003**
Between:
**Smt. GADEPALLI RAMA** ...Petitioner
and
**NIL** ...Respondent
**జనరల్ నోటీసు**
ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా పై నెంబరు పిటీషన్‌లో పిటీషనరు అయిన శ్రీమతి గాడేపల్లి రమ అనువారు తన భర్త (లేటు) శ్రీ గాడేపల్లి సాయి శ్రీనివాస సుబ్రహ్మణ్యం గారి స్వార్జితపు ఆస్తి అయిన కాకినాడ రూరల్ మండలం, రమణయ్యపేట గ్రామ పంచాయితీ, రమణయ్యపేట గ్రామములోని సర్వే నెం. 172/1లోని లేఔట్ ప్లాన్ దాఖలా ప్లాటు నెం. 1 తాలూకు 200 చ॥గ॥ల స్థలము, తన భర్త శ్రీ గాడేపల్లి సాయి శ్రీనివాస సుబ్రహ్మణ్యం గారి మరణానంతరము తనకూ, తన మైనర్ కుమార్తె అయిన కుమారి గాడేపల్లి సాయి ప్రపుల్లకు హిందూ వారసత్వ చట్టప్రకారము రెండు సమాన వాటాలుగా దఖలు పడినది అని, సదరు విధముగా తనకు దఖలు పడిన 1/2వ వంతు వాటాను, తన కుమార్తెకు దఖలు పడిన 1/2వ వంతు వాటా ఆస్తితో కలిపి విక్రయించుటకు మరియు అట్లు విక్రయించుటలో అవసరమైన దస్తావేజులలో తన మైనర్ కుమార్తె తరుపున తాను గార్డియన్‌గా వ్యవహరించుటకు అవసరమైన పర్మిషన్ వగైరా పరిహారములు కోరుతూ పైన తెలిపిన పిటీషను దాఖలు చేసుకొనియున్నారు. సదరు పిటీషను పైన తెలిపిన కోర్టులో **ది. 28-08-2023వ తేదీకి** విచారణ నిమిత్తము వాయిదా వేయబడియున్నది.
కావున, సదరు విషయములో ఎవ్వరికైనా ఎట్టి ఆక్షేపణలు / అభ్యంతరములు ఉన్న యెడల, పై పిటీషను వాయిదా తేదీ అయిన **ది. 28-08-2023వ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట స్వయముగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరు అయ్యి తమ ఆక్షేపణలు / అభ్యంతరములు తెలియపరచుకోవలెను. లేని యెడల ఎటువంటి ఆక్షేపణలు / అభ్యంతరములు లేవని నిర్ధారించి, మీ పరోక్షమున విచారించి పై నెంబరు పిటీషను తీర్మానించబడును.
(పై కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము ఈ ప్రకటన జారీచేయడమైనది)
**B.S.R. కృష్ణ**
**B. నాగరత్నం, K.M. శివ కుమార్,**
కాకినాడ అడ్వకేట్స్, బాదంవారి వీధి,
ది.22-8-2023 కాకినాడ. సెల్: 94409 50388

**పేరు మార్పు**
కపిలేశ్వరపురం మండలం, అంగర గ్రామానికి చెందిన బండారు సత్యనారాయణ, తండ్రి: సూర్యనారాయణ అను నేను నా కుమార్తె పేరును **బండారు శ్రీ లక్ష్మి యశస్వి స్వరూప నుండి బండారు శ్రీ యశస్వి గా** మార్చడమైనదని తెలియపరచుచున్నాను. కావున యావన్మంది ఈ మార్పును గమనించవలసిందిగా కోరుచున్నాను.
**బండారు సత్యనారాయణ,**
**తండ్రి: సూర్యనారాయణ, డో.నెం 10-39,**
**అంగర, కపిలేశ్వరపురం మండలం,**
**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా.**

**మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, కొవ్వూరు వారి కోర్టులో**
**I.A. 79/2016, I.A. 382/2010**
**O.S. 243/2004**
**Between :**
**1. చాపర్ల శిల్లా మాధురి, 2. చాపర్ల రిషితేజ్**
**- పిటీషనర్లు/ వాదులు**
**Vs**
**1. చాపర్ల శ్రీహరి మరియు 12 మంది వగైరాలు R-11 :** పసల **భాస్కరరావు, తండ్రి : జోజప్ప,** హిందూ, 37 సం॥లు, స్కూలు టీచరు, భవానీపురం, కొంతమూరు, రాజమహేంద్రవరం రూరల్, తూర్పు గోదావరి జిల్లా, **RJY JCJC.**
**- రెస్పాండెంట్లు/ ప్రతివాదులు**
పై నెంబరు I. A. 79/2016 in I.A. 382/2010 in O.S. 243/2004 నందు R11 రెస్పాండెంటు అయిన మీకు ఎన్నిసార్లు కోర్టు ద్వారాను మరియు పోస్టు ద్వారాను నోటీసులు పంపించినప్పటికీ మీరు వాటిని తీసుకొనకుండా Avoid చేయుచున్నందున పై కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం Item No. 5 House Property ని కోర్టు వారిచే నియమించబడిన కమీషనరు గారిచే వేలం వేయించుటకు ఉత్తర్వులు యిప్పించవలెనని దాఖలు చేసిన పిటీషను I. A. 79/2016 పై నోటీసులు Substitute Service ద్వారా పేపరు నందు ప్రకటన యిచ్చుట ద్వారా మీకు తెలియ పరచినందున సదరు పిటీషనుపై మీకు ఏవిధమైన ఆక్షేపణలు ఉండిన యెడల ది.25-08-2023వ తేదీన ఉదయం 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా న్యాయవాది గారి ద్వారా గాని హాజరు తెలియపరచుకొనవలెను. లేనియెడల పిటీషను మీ పరోక్షమున తీర్మానించబడును.
**వాయిదా తేది.25-08-2023**
స్థలం : కొవ్వూరు తేది : 21.08.2023
**ఇట్లు : ఎన్.వి. సుబ్బారావు, అడ్వకేటు,**
**కొవ్వూరు - 534350, సెల్ : 9440330449**

**Court Notice**
**In The Court Of The Senior Civil Judge at Bhimavaram**
**Cr.I.P.No. 36/2021**
**(Guardian Appointment Petition of the Minor R-3)**
***Between:***
***Petitioners /Creditors:***
1) Nelakurthi Subba Rao
2) Bommineni Tirupatayya
**VS**
***Respondents:***
1) Smt. Mattaparthi Vara sesha Taruna Lakshmi and Others
***Name and Address of the 3rd Respondent:***
3) Smt. Mattaparthi Vara Sesha Taruna Lakshmi, W/o. (Late) Mattaparthi Prakash, Hindu, Aged about 33 Yrs, Stridhanam / House Wife, (the above 1ar Respondent is Permanent R/o. D.No. 1-311, Rayalam Village, BVRM-Mandalam) Present R/o. Komarada-Kalva Gattu-Rayalam-Rural-Village, BVRM-Mandalam, (Near) Aditya College, BDMC, W.G.Dist, A.P.State) and she is Amalapura-523 201, Ambetkar Konaseema Dist, A.P. State.
Please take notice that the Hon'ble Court you pleased to attend the Petitioners' (Crs.,) above main Guardian Appointment Petition in I.A.No. 244/2021seeking for Your appearance as Guardian (R-1 herein) to Your Minor Daughter (R-3 herein) in the above case before the said Hon'ble Court at Bhimavaram, W.G.Dist On **18-09-2023 at 10:30 A.M.** either in person (or) through Advocate to given Your explaination before the said court. You fail to do so, accordingly on the said hearing date before the said court the said case will be decided Ex-parte.
**(By Order Of The Said Court Dt.01-08-2023)**
**Y.VEERABHADRAM**
**K.PRASAD**
Advocetes, Sarraju St.
Bhimavaram, Bhimavaram.
7-8-2023. Cell: 98665 18987

**Court Notice**
**In The Court Of The Senior Civil Judge at Bhimavaram**
**I.A.No. 244/2021 in Cr.I.P.No. 36/2021**
**(Guardian Appointment Petition of the Minor R-3)**
***Between:***
***Petitioners /Creditors:***
1) Nelakurthi Subba Rao
2) Bommineni Tirupatayya
**VS**
***Respondents:***
1) Smt. Mattaparthi Vara sesha Taruna Lakshmi and Others
***Name and Address of the 3rd Respondent:***
3) Smt. Mattaparthi Yakshita, D/o. (Late) Mattaparthi Prakash, Hindu, Aged about 12 Yrs, Property /Mother's Dependent She Being Minor reptd., by her Guardian /Mother (R-1 herein) (the above 1ar Respondent is Permanent R/o. D.No. 1-311, Rayalam Village, BVRM-Mandalam) Present R/o. Komarada-Kalva Gattu-Rayalam-Rural-Village, BVRM-Mandalam, (Near) Aditya College, BDMC, W.G.Dist, A.P.State) and she is Amalapura-523 201, Ambetkar Konaseema Dist, A.P. State.
Please take notice that the Hon'ble Court you pleased to attend the Petitioners' (Crs.,) above main Guardian Appointment Petition in I.A.No. 244/2021seeking for Your appearance as Guardian (R-1 herein) to Your Minor Daughter (R-3 herein) in the above case before the said Hon'ble Court at Bhimavaram, W.G.Dist On **18-09-2023 at 10:30 A.M.** either in person (or) through Advocate to given Your explaination before the said court. You fail to do so, accordingly on the said hearing date before the said court the said case will be decided Ex-parte.
**(By Order Of The Said Court Dt.01-08-2023)**
**Y.VEERABHADRAM**
**K.PRASAD**
Advocetes, Sarraju St.
Bhimavaram, Bhimavaram.
7-8-2023. Cell: 98665 18987

**Court Notice**
**In The Court Of The Senior Civil Judge at Bhimavaram**
**I.A.No. 255/2021 in Cr.I.P.No. 36/2021**
**(Received Appointment Petition)**
***Between:***
***Petitioners /Creditors:***
1) Nelakurthi Subba Rao
2) Bommineni Tirupatayya
**VS**
***Respondents:***
1) Smt. Mattaparthi Vara sesha Taruna Lakshmi and Others
***Name and Address of the 3rd Respondent:***
3) Smt. Mattaparthi Vara Sesha Taruna Lakshmi, W/o. (Late) Mattaparthi Prakash, Hindu, Aged about 33 Yrs, Stridhanam / House Wife, (the above 1ar Respondent is Permanent R/o. D.No. 1-311, Rayalam Village, BVRM-Mandalam) Present R/o. Komarada-Kalva Gattu-Rayalam-Rural-Village, BVRM-Mandalam, (Near) Aditya College, BDMC, W.G.Dist, A.P.State) and she is Amalapura-523 201, Ambetkar Konaseema Dist, A.P. State.
Please take notice that the Hon'ble Court you pleased to attend the Petitioners' (Crs.,) above main Guardian Appointment Petition in I.A.No. 244/2021seeking for Your appearance as Guardian (R-1 herein) to Your Minor Daughter (R-3 herein) in the above case before the said Hon'ble Court at Bhimavaram, W.G.Dist On **18-09-2023 at 10:30 A.M.** either in person (or) through Advocate to given Your explaination before the said court. You fail to do so, accordingly on the said hearing date before the said court the said case will be decided Ex-parte.
**(By Order Of The Said Court Dt.01-08-2023)**
**Y.VEERABHADRAM**
**K.PRASAD**
Advocetes, Sarraju St.
Bhimavaram, Bhimavaram.
7-8-2023. Cell: 98665 18987